# జనవాహిని

ఎడిటర్: పెద్ది సొమ్మ పబ్లిషర్ : తెలంగాణ శనివారం 11-5-2024 సంపుటి :1 సంచిక :13 పేజీలు : 8 వెల : 5-00



ఇప్పుడు చౌకగా

సూపర్ ఫాస్ట్ ఇంటర్నెట్..





## ఉచితపథకాలపై సమగ్ర చర్చ

- ఇసి పరిధిలోనే ఎన్నికల విధానాలు ఉండాలి
- అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలి
- ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు పటిష్టంగా జరగాలి





## ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ఆంక్షలు

- నేటినుంచి 14 ఉదయం వరకు నిబంధనలు అమలు
- పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్




## రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

- అయనను టచ్ చేసే వారు ఎవ్వరూ లేరు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే




# అవినీతిని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

- షాద్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



- దొంగలెవరో... దొరలెవరో తేల్చుకుందాం రా!
- డీకే కుటుంబ అవినీతి బయటపడితే క్షమాపణ చెప్తారా
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- ప్రాజెక్ట్‌లకు పైసా ఇవ్వని బీజేపీకి ఓటు వేయాలా
- షాద్‌నగర్‌కు మెట్రోరైలు.. అభివృద్ధికి నిధులు


వివరాలు 2లో




షాద్‌నగర్/షాద్‌నగర్/కొత్తూర్, మే 10: జనవాహిని

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయాలను అడ్డం పెట్టుకుని అవినీతికి, దోపిడీకి పాల్పడిన దొంగలెవరో, దొరలెవరో తేల్చుకోవడానికి ముందుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీకి సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీచంద్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి షాద్‌నగర్ పట్టణంలో రోడ్‌షోను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం మాట్లాడారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయకపోగా ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్న తనపై అవినీతి ఆరోపణలు చేయడమేంటని ప్రశ్నించారు. డీకే అరుణ కుటుంబం రాజకీయాలను అడ్డం పెట్టుకుని కల్తీకల్లు, దొంగసారా వ్యాపారం చేయడమే కాకుండా కంకర, ఇసుక దందా, కాంట్రాక్టర్ల నుంచి

# దేశం కోసం బిజెపి గెలవాల్సిందే


వివరాలు 2లో


## ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ

- పౌరసృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే
- పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం
- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం
- సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం
- కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి
- వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం
- కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడమే అలవాటు
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం



# మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం

## ● మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ ధీమా

- కలసి పనిచేస్తూ గెలుపు దిశగా వెళుతున్నాం
- పార్లమెంటరీ వ్యవస్థను ధ్వంసం చేసిన మోడీ
- ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తోంది
- ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు

హైదరాబాద్,మే10 జనవాహిని

క్రికెట్ టీమ్ లాగా మేము పటిష్ఠంగా ఉన్నామని ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే సత్తా మాకుంది. మేం 11 మందిమి మంచి టీమ్‌గా పని చేస్తున్నాం. మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు.


వివరాలు 2లో




# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట




- లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం బెయిల్
- జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు
- జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన
- ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు

# అవినీతిని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

(మొదటి పేజీ (తరువాయి)

కమీషన్లు, వైన్‌షాపుల నుంచి మామూళ్లు వసూలు చేసిన విషయం జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. తాను జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఏ ఒక్కరి నైనా పైసా అడిగినా తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయమై షాద్‌నగర్ చౌరస్తాలోనే పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేసి, ఓటింగ్ పెడదామా అని సవాల్ చేశారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని అవినీతికి ఎవరు పాల్పడ్డారో తేల్చడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. తాను అవినీతికి పాల్పడినట్టు నిరూపిస్తే షాద్‌నగర్ చౌరస్తాలో అంబేద్కర్ సాక్షిగా ముక్కు నేలకు రాస్తానని, డీకే అరుణ కుటుంబ అవినీతి బయట పడినట్టు నిరూపితమైతే ప్రదాని మోదీ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా వచ్చిన తాను ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దాలన్నింటినీ అమలు పరుస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల ఖాతాల్లో రైతుబంధును వేశానని చెప్పారు. కులమతాల మధ్య చిచ్చును, మనుషుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయం చేస్తానంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా తాను సహించబోనని హెచ్చరించారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెలో పెట్టుకునే వారే నిజమైన హిందువన్నారు. కులమతాలతో సంబంధం లేకుండా మనుషులందరూ కలిసి ఉంటేనే ప్రాజెక్టులు, పరిశ్రమలు వచ్చి తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశానికి స్వాతంత్రం రాగానే హైదరాబాద్ ముఖ్యమంత్రిగా షాద్‌నగర్‌కు చెందిన బూర్గుల రామకృష్ణారావు పనిచేశారని, ఆ తరువాత 70 సంవత్సరాలకు పాలమూరు బిడ్డకు సీఎంగా అవకాశం వస్తే బీజేపీ, బీఆర్ఎస్‌లు సహించలేక కుట్రలు చేస్తున్నారని రేవంత్ అన్నారు.

సీఎంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్‌లోని మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్‌కు ఓటువేసి ఎంపీగా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమం త్రిగా రేవంత్‌రెడ్డికి అవకాశం ఇచ్చిన మహబూబ్‌నగర్ ప్రాంత ప్రజలు ఎంపీగా తనను గెలిపింపి, మీ రుణం తీర్చుకునే అవకాశం కల్పించాలని కోరారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్‌కు పీజీ కళాశాలను, ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేసి, పట్టణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు.

### షాద్‌నగర్‌కు మెట్రోరైలు

షాద్‌నగర్ పట్టణానికి మెట్రోరైలును వేయించి నగరంగా అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే ఆర్‌వోబీని పూర్తి చేయిస్తానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 30 కోట్ల నిధులు ఇస్తానని తెలిపారు.

### సీఎం పర్యటన సక్సెస్

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన విజయవంతమైంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని మక్తల్‌లో ఎన్నికల ప్రచారం ముగించుకుని హెలిక్యాప్టర్‌లో వచ్చిన సీఎం ముందు కేశంపేట చౌరస్తా నుంచి షాద్‌నగర్ చౌరస్తా వరకు రోడ్‌షోను నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. సీఎం వస్తున్న కార్యక్రమానికి వేలాదిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. సీఎం పర్యటనలో భాగంగా శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# గ్యారెంటీల పేరిట రేవంత్ మోసం

**– కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి నెరవేర్చలేదు**

**–బీజేపీ పేదలపార్టీ కాదు.. పెట్టుబడిదారుల పార్టీ**

**–జిల్లాలను రద్దు చేస్తే ఊర్కుందామా?: కేసీఆర్**



సిరిసిల్ల/సిద్దిపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): "తెలంగాణ రాష్ట్రం.. మూర? ముఖ్యమంత్రి, మూర? ప్రభుత్వం చేతుల్లో ఉంది. కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి అరచేతిలో వైకుంఠం చూపి నోటికొచ్చిన వాగ్దానాలు చేసి గద్దెనెక్కింది. గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది. మోసపోతే గోసపడుతాం.. జాగ్రత్తగా అలోచించి ఓటేయాలి. ఆగమాగం కావొద్దు" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. శుక్రవారం రాత్రి రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కేంద్రాల్లో కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్ షోలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగుల్లో కేసీఆర్ మాట్లాడుతూ.. రైతు బంధు రాలేదని, నీళ్లు లేవని, కరెంట్ కోతలున్నాయని, మరమగ్గాలు మూతపడ్డాయని, ధాన్యం కొనడం లేదని, కల్లాల్లో తడిసిపోతున్నా అడిగే వారు, కొనేవారు దిక్కులేకుండాపోయారని మండిప డ్డారు. రాష్ట్రంలో అమలవుతున్న ఒకే ఒక్క గ్యారెంటీ మహిళలకు ఉచిత బస్సు అని, అది కూడా సర్కస్ స్కీం అంటూ దుయ్యబట్టారు.

# ఉచితపథకాలపై సమగ్ర చర్చ జరగాలి

న్యూఢిల్లీ,మే10 రాజకీయ పార్టీల ఉచిత హామీలపై గతంలోనే సుప్రీంలో చర్చ జరిగింది. ఇది ఇసి పరిధిలోనే ఉండాలి. ఉచిత హామీలను ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పరిధిలో ఉండాలి. ఒకవేళ ఉచిత పథకాలు ప్రకటిస్తే దానికి ఆర్థికంగా అమలుకు ఉండే అవకాశాలను ప్రతిపాదించాలి. అయితే ఇప్పుడు ఉచిత పథకాలే ప్రధాన ఆకర్షణగా మారాయి. ఒకరిని మించి ఒకరు పోటీపడి ఉచిత హామీలు ఇస్తున్నారు. కాంగ్రెస్ మహిళల ఖాతాల్లో లక్ష వేస్తామని అంటోంది. ఎపిలో జగన్ బటన్లు నొక్కాను కాబట్టి నాకే ఓటేయాలని అంటున్నారు. అంతకుమించి అన్నట్లు చంద్రబాబు పథకాలు ప్రకటించారు. ఇవన్నీ ఆర్థికంగా సాధ్యమా లేదా అన్నది ఆలోచించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఇలాంటి హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చింది. కెసిఆర్ కూడా ఉచిత పథకాలతో ఖజానా గుల్ల చేశారు. ఎపిలో జగన్ అప్పులకుప్ప చేశారు. మొత్తంగా ఉచితపథకాలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా కంట్రోల్ చేసేదెవర్న ప్రశ్న వేధిస్తోంది. ఇటీవల రాజకీయ పార్టీలు ఈ దురదృష్టకరమైన ధోరణిని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ఇస్తామంటూ చేసే హామీలు, వాగ్దానాలనేవి తమ పరిధిలోకి రావంటూ ఇ.సి సుప్రీం కోర్టులో గతంలో తన వైఖరి స్పష్టం చేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా కూడా తమ అధికారాలను ఉల్లంఘించి వ్యవహరించడమే అవుతుందని పేర్కొంది.

# దేశం కోసం బిజెపి గెలవాల్సిందే

హైదరాబాద్,మే10 నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క.. అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉద్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్



పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నా రన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు.

# రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

హైదరాబాద్,మే10 తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని చెప్పారు. దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీరేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామ న్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.

కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్ ను కూడా తీసుకురా లేకపోయారని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ కంటే వంద రెట్లు భారత్ బలమైనదన్నారు మల్లికా ర్జున ఖర్గే. నేతల వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీలకు సంబంధం లేదన్నారు. హస్తం శాశ్వతం..కమలం వాడిపోతుందని ఎద్దేవా చేశారు.

# ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్,మే10 తెలంగాణలో ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. రోడ్లపై జనం ఎక్కువ మంది గుమిగూడటంపై ఆంక్షలు విధిస్తూ మూడు కమిషనరేట్లకు సంబంధించిన పోలీస్ కమిషనర్‌లు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల నుంచి 14న ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టంచేశారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఐదుగురు అంతకుమించి గుమిగూడవద్దని పోలీసులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లో ఉంటుందని తెలియజేశారు. ఏ లైసెన్సు కింద అనుమతి ఉన్నప్పటికీ మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉంటాయని స్పష్టంచేశారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు రెండు క్యూలైన్లలో నిలబడాలని.. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్‌లు ఉంటాయని పోలీసులు తెలిపారు. రెండు కంటే ఎక్కువ లైన్లలో ఉండటాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని పోలీస్ కమిషనర్‌లు హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదన్నారు. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం నిషేధమని తెలిపారు.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

న్యూఢిల్లీ,మే10 లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రివాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రివాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజ్రివాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది.

# మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం

**రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ..** పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్‌లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరన్నారు.

దేశాన్ని బనానా రిపబ్లిక్‌గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోడీ హయాంలో పార్లమెంటులో ఒక్కటైనా చర్చ జరిగిందా అని ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. పార్లమెంట్ వ్యవస్థను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని ఆరోపించారు.


# మాచర్లలో భయాందోళనలు సృష్టించిన వైసీపీ



పల్నాడు జిల్లా: మాచర్లలో వైసీపీ పాలనలో ఐదేళ్లు అప్రజాస్వామిక పరిస్థితులతో ప్రజలు భయాం దోళ నలు చెందారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డిపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చెప్పారు. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈరోజు మాచర్ల ప్రజాగళం సభకు రాలేకపోయానని తెలిపారు. ఈమేరకు మాచర్ల సభను ఉద్దేశించి చంద్ర బాబు వీడియో సందేశం విడుదల చేశారు.నియోజకవర్గంలో వైసీపీని చరమగీతం పాడాలనే కసి ప్రజల్లో ఉందని తెలిపారు. పల్నాడు ప్రజల త్యాగాలు తన మనస్సులో ఎప్పుడు మెదలుతూ ఉంటాయని చెప్పుకొచ్చారు. టీడీపీ కార్యకర్తలు చంద్రయ్య, జల్లయ్య వంటి వారి త్యాగాలు మర్చిపోనని అన్నారు.

# 28 వేల మొబైల్స్ బ్లాక్ చేయండి..

**టెల్కోలకు డాట్ ఆదేశం**




**దిల్లీ: సైబర్ నేరాలతో సంబంధం ఉన్న 28,200 మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయాలని టెలికాం కంపెనీలను డాట్ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీవెరిఫై చేయాలని సూచించింది.సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర హోంశాఖ, డాట్, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన అనాలిసిస్‌లో వీటిని గుర్తించినట్లు డాట్ ఓ ప్రకటనలో తెలిపింది."హోంశాఖ, పోలీసులతో కలిసి చేపట్టిన అనాలసిస్‌లో 28,200 మొబైల్ హ్యాండ్ సెట్లను సైబర్ నేరగాళ్లు వినియోగించినట్లు తేలింది. అంతేకాదు ఈ ఫోన్లను వినియోగించి సుమారు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను కూడా దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఈ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేయడంతో పాటు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీ వెరిఫై చేయాలి" అని టెలికాం కంపెనీలకు డాట్ ఆదేశాలు జారీ చేసింది.టెలికాం మోసాలకు సంబంధించి రెండు నెలల క్రితం ఛక్షు పోర్టల్‌ను డాట్ ప్రారంభించింది.**

**ఈ పోర్టల్ ప్రారంభించాక ఫిషింగ్ ఎస్సెమ్మెస్ లు పంపిస్తున్న 52 సంస్థలను బ్లాక్ చేసింది. 348 మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసింది. 10,834 అనుమానాస్పద మొబైల్ నంబర్లను రీవెరిఫై చేయాలని ఆదేశించింది. ఇదికాకుండా మొబైల్ డివైజ్‌లకు సంబంధించి 1.58 లక్షల ఐఎంఈఐ నంబర్లను డాట్ బ్లాక్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు 1.66 కోట్ల మొబైల్ కనెక్షన్లను రద్దు చేసింది.**

# తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం కేదారనాథ్

## మిన్నంటిన హరహర మహదేవ్ నినాదాలు - తొలిదర్శనం చేసుకున్న సిఎం పుష్కర్ సింగ్ ధామి

కేదార్‌నాథ్,మే10 పరమశివుడి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉత్తరాఖండ్ లోని కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకుంది. శుక్రవారం అక్షయ తృతీయ శుభ సందర్భంగా.. భజనలు, 'హర్ హర్ మహాదేవ్' కీర్తనల మధ్య ఆలయ తలుపులను అధికారులు తెరిచారు. ఈ సందర్భంగా చాపర్లతో పూల వర్షం కురిపించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కేదార్ నాథ్ అలయాన్ని సందర్శించుకునేందుకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఆలయాన్ని సందర్శించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులు అధికారులు తెరిచారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఇక దాదాపు ఆరు నెలల పాటు మూసి ఉన్న ఈ ఆలయ తలుపులు భక్తుల దర్శనార్థం నేడు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టి కేదారేశ్వరుడిని దర్శించుకుంటున్నారు. మరోవైపు యమునోత్రి ఆలయం కుండా ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రిఆలయం మాత్రం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరుచుకోనుంది. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మెన్ అజేంద్ర అజయ్ తెలిపారు. తన భార్య గీతా



ధామితో కలిసి కేదార్‌నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వచ్చిన భక్తులకు సీఎం పుష్కర్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. యాత్రికులు సురక్షితంగా, సంతృప్తికరంగా ప్రయాణం సాగించాలని ఆయన ఆకాంక్షించారు, గత సంవత్సరాల్లో మాదిరిగానే ఈ కార్యక్రమం ఆనందం, ఉత్సాహంతో పూర్తవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం



చేశారు. కాగా, కేదార్‌నాథ్ ధామ్‌తో పాటు, యమునోత్రి ఆలయ పోర్టల్స్, యమునా నది పవిత్ర స్థలాన్ని కూడా భక్తుల కోసం తెరిచారు. గంగోత్రి ఆలయ తలుపులు మధ్యాహ్నం 12.20 గంటలకు తెరవనున్నారు అధికారులు. భూమిపై వైకుంఠంగా (విష్ణువు నివాసం) పరిగణించబడే బద్రీనాథ్ ధామ్ మే 12వ తేదీ ఉదయం 6 గంటలకు తెరుచుకోనుంది.

## జీవిత గమ్యాన్ని ఎంచుకోవాలి

యాదాద్రి,మే10:కష్టాన్ని ఎదుర్కొనే మనోబలం, నష్టాన్ని పూడ్చుకొనే చాకచక్యం మనకు ఉన్నాయి. ప్రకృతి విపత్తులను అంచనావేసే మేధ ఉంది. ఊహించని వైపరీత్యాలకు గురైనా, సంఘటితంగా ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. సహాయం చేసే గుణం, ఆదుకునే హృదయ వైశాల్యం ఉన్నాయి. ఇన్ని ఉన్నా, ఇంత అద్భుతమైన మానవజీవితాన్ని అదృష్టవశాత్తు సొంతం చేసుకున్నా, ఇంకా ఏదో పొందాలన్న కాంక్ష. లేని సమస్యలు సృష్టించుకొని తల్లడిల్లిపోవడం, మానసిక శారీరక సమతౌల్యాన్ని కోల్పోవడం, కోరికలకు దాసోహమనడం, మరీచికల వెంట పరుగులు పెట్టడం, ముఖ్యంగా సంతృప్తికి దూరం కావడం... సర్వ సమర్థ జీవితాన్ని చేజార్చుకోవడమే. మన మార్గాన్ని సుగమం చేసే సనాతన ధర్మాలు, ఆచారాలు, కట్టుబాట్లు, సంస్కృతీ సంప్రదాయాలు, మహర్షుల జ్ఞానమార్గాలున్నాయి. పాత్రలతో, కథలతో సందర్భోచితంగా సందేశాన్నిచ్చే పురాణ వాంగ్మయముంది. ప్రతి దశలోనూ వెలుగుదారి చూపించే గురువులున్నారు. దారితప్పితే, సరిదిద్దే మహనీయుల ప్రవచనాలున్నాయి. ఇవే మన జీవితాన్ని నందనోద్యానవనంలో పారిజాత వృక్షాన్ని చేస్తాయి.

## మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసం

సిపిఐ నేత కూనంనేని ఘాటు విమర్శలు



ఖమ్మం,మే10:దేశంలో ఆటవిక రాజ్యం కొనసాగుతున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఐటీ, ఈడీలను ప్రయోగిస్తుందన్నారు. బీజేపీకి అనుకూలంగా ఉన్నవారిపై ఒక్క దాడైనా జరిగిందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఇప్పటివరకు మూడు వేల ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు. వాటిలో ఒక్కటి కూడా నిరూపితం కాలేదని చెప్పారు. రాజకీయ కక్షతో దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాన నేరస్తుడు పీఎం మోదీయేనని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలను లొంగదీసుకునేందుకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు.

## ప్రజ్వల్ రేవణ్ణ కేసులో కొత్త ట్విస్ట్

### ఎదురు తిరిగిన ఫిర్యాదు చేసిన మహిళ

### బెదిరిస్తేనే ఫిర్యాదు చేశానని వాంఙ్మూలం

బెంగళూరు,మే10హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అభ్యంతరక వీడియోల వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై నమోదైన లైంగిక దౌర్జన్యాల కేసులో ఫిర్యాదు చేసిన ఓ మహిళ మాట మార్చింది. పోలీసుల ముసుగులో వచ్చిన కొందరు వ్యక్తులు తనను బెదిరించి తప్పుడు కేసు పెట్టేలా ఒత్తిడి చేశారని సదరు మహిళ వెల్లడించిందని జాతీయ మహిళా కమిషన్ తెలిపింది. దీనిపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్పందించారు. పత్యేక దర్యాప్తు బృందాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. సిట్ అధికారులు ఆ మహిళలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వాంగ్మూలాలు ఇవ్వకపోతే.. వ్యభిచారం కేసు నమోదు చేస్తామని భయపెట్టినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. 'కిడ్నాప్‌నకు గురైన మహిళను మీరు ఎక్కడ ఉంచారు..? ఆమెను ఎందుకు కోర్టులో ప్రవేశపెట్టలేదు..?' అని ప్రశ్నించారు. కుమారస్వామి చేసిన ఆరోపణలపై కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర స్పందించారు. జేడీఎస్ నేతలు చేసే అన్ని ఆరోపణలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. సిట్ దర్యాప్తు నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసుకు సంబంధించి అక్కడి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హాసనకు చెందిన జేడీఎస్ మహిళా కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రజ్వల్‌పై అత్యాచారం కేసు నమోదు చేశారు. వీటితోపాటు అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరించి అభ్యంతరకర ఫొటోలు తీయడం వంటి అభియోగాలు మోపారు. ప్రస్తుతం ప్రజ్వల్ విదేశాలకు పారిపోయారు. అతడిని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించిన సంగతి తెలిసిందే. వారికి తెలియకుండా నిందితుడు దేశం విడిచి పారిపోయే అవకాశం లేదన్నారు.

## దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు మోదీకే

### కొండా విశ్వేశ్వర్ రెడ్డి



అభ్యుదయం – హైదరాబాద్, (10 మే 2024): దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. వివేకానంద నగర్ కమాన్ నుండి చిత్తారమ్మ టెంపుల్, దీనబంధు చౌరస్తా, వెంకటేశ్వర్ నగర్ కాలనీ, జలకన్య హోటల్, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్, ఎల్లమ్మ బండ చౌరస్తా, ఉషా ముళ్లపూడి కమాన్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీకి ప్రజల నుంచి భారీ స్పందన



వ్యక్తమైంది. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. చేవెళ్లలో తాను రెండు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. తాను ప్రజల్లో ఉండి ప్రచారం చేస్తుంటే.. ప్రత్యర్థి రంజిత్ రెడ్డి మాత్రం పోల్ మేనేజ్ మెంట్ పేరుతో డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఈ రోడ్ షోలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి

### అధికారుల బెదిరింపులే కారణమని ఆందోళన

హైదరాబాద్,మే10 తెలంగాణసెక్రటేరియట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ అనుమానాస్పద మరణం నేపథ్యంలో మిగతా ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఎస్ శాంతి కుమారిని కలిసి న్యాయం చేయాలని సెక్రటేరియట్ ఉద్యోగులు కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన సీఎస్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే అసలు రాహుల్ ఎలా మృతి చెందాడని తెలియాల్సిఉంది. మే 7ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ రాణి కుమిదిని పేషీలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ మధ్యాహ్నం 12 గంటలకు అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే గమనించిన తోటి సిబ్బంది అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆయనను సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఆ క్రమంలోనే డబ్బులు ఎక్కువ అవుతాయనే ఉద్దేశంతో రాహుల్‌ని నిమ్స్(నితిపబ) ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. దీంతో రాహుల్(33)కు గుండె శస్త్ర చికిత్స ఆపరేషన్‌తోపాటు డయాలసిస్ చేయగా ఆపరేషన్ సక్సెస్ అయినప్పటికీ 48 గంటల అబ్జర్వేషన్ తర్వాత గత రాత్రి 9 గంటలకు మరణించారు. ఈ నేపథ్యంలో రాణి కుమిదిని రాహుల్‌ను సీరియస్ గా మందలించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఆయన మృతి నేపథ్యంలో అతని కుటుంబానికి న్యాయం చేయాలని తోటి సిబ్బంది సీఎస్‌ను కోరారు. హైదరాబాద్ పురాణ పుల్‌కు చెందిన రాహుల్ గత 11 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ దుష్ప్రచారం

### – రిజర్వేషన్ల రద్దుపై రాద్ధాంతం

### – బిజెపి నేతలు చింతల రాంచంద్రారెడ్డి, కృష్ణాయాదవ్‌లు

హైదరాబాద్,మే10: ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీమంత్రి కృష్ణాయాదవ్‌లు ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దు చేయడం ఎవరి తరం కాదని ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని,

వాటిని ప్రజలే తిప్పి కొడతారని వారన్నారు. శుక్రవారం బర్కత్‌పుర లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని దీనిని ఎస్సీ, ఎస్టీ, బీసీలు గ్రహించి ప్రతిపక్ష పార్టీలకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటిని మాత్రమే రద్దు చేస్తామని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించిందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆరోపణలపై లీగల్ నోటీసులు జారీ చేశామని పరువు నష్టం దావా కూడా వేస్తామన్నారు.

## కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్..

### -- స్పందించిన సునీత



న్యూఢిల్లీ, మే 10: మద్యం కేసు.. మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో అరెస్ట్ అయి.. తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.దీనిపై కేజ్రీవాల్ భార్య సునీత ఎక్స్ వేదికగా స్పందించారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ఆమె స్వాగతించారు.ఇది ప్రజాస్వామ్య విజయమని అభివర్ణించారు. కోట్లాది మంది ప్రజలు ప్రార్థనలు, దీవెనల ఫలితంగా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు అయిందన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.కేజ్రీవాల్ హనుమాన్ భక్తుడని.. ఆయన ఆశీస్సుల వల్లే పార్టీ కన్వీనర్‌కు మధ్యంతర బెయిల్ వచ్చిందని ఆమ్ ఆద్మీ పార్టీ అభివర్ణించింది.అలాగే కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ సుప్రీంకోర్టు మంజూరు చేయడాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ స్వాగతించారు. సత్యం... ఇబ్బందుల్లో పడుతుందేమో కానీ.. దానికి ఓటమి మాత్రం ఉండదన్నారు. నియంతృత్వం ముగియనుందన్నారు. సత్యమే జయిస్తుందని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. దాదాపు ఇదే అభిప్రాయాన్ని ఆప్ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్ సైతం వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టులో జస్టిస్ సంజయ్ ఖన్నా, దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం.. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే జూన్ 1వ తేదీ వరకు ఈ మధ్యంతర బెయిల్ అమలులో ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. జూన్ 2వ తేదీన లొంగిపోవాల్సి ఉంటుందని అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# తాండూర్ ను అభివృద్ధి చేసింది రోహిత్ రెడ్డే

## మీడియా సమావేశం



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 10బషీరాబాద్ మండలంలో శుక్రవారం నాడు మీడియా సమావేశంలో అబ్దుల్ రజాక్, అనంతయ్య, మాట్లాడుతూ తాండూర్ అభివృద్ధి పతంలో ముందుకు సాగింది అంటే దానికి కారణం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అని వ్యక్తం చేశారు. భూకబ్జాలు, ఇసుక దందాలు, అక్రమ వ్యాపారాలు చేస్తుంది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ ఎమ్మెల్యే వెనుక ఉన్న నాయకులే రోహిత్ రెడ్డి వెనకాల ఉండి నమ్మించి మోసం చేసి రోహిత్ రెడ్డి ఓటమికి కారకులు అయ్యారు. శ్రీశైల్ రెడ్డి ఎవరో మీకు తెలియదా, రోహిత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఈ సమావేశంలో అన్నారు. రోహిత్ రెడ్డి బషీరాబాద్ మండలానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దుచేసి అభివృద్ధికి అడ్డు వేస్తుంది ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని కోరారు బషీరాబాద్ అభివృద్ధికి తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు. విమర్శలు చేయడానికి బదులు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. మన నాయకున్ని దూషిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్ మునీందర్ రెడ్డి రంగారెడ్డి అనంతయ్య శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి రవీందర్ సింగ్ శ్రీను బషీరాబాద్ మండల యూత్ ప్రెసిడెంట్ తహేర్ బాండ్ దామర్చేడు విలేజ్ యూత్ అధ్యక్షుడు రవీందర్ మహేష్ శివ తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ గడ్డ అంటేనే బీఆర్ఎస్ అడ్డ..





జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 10
లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒంటెద్దు పోకడలు నచ్చక మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు.బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒంటెద్దు పోకడలు నచ్చక తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు బషీరాబాద్ మండల ఎక్మాయి, కొర్విచెడ్ తాండ కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం రాత్రి బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి గారి సమక్షంలో ఎస్టీ సెల్ నాయకులు చందర్, సంజీవ్ తదితరులు గులాబి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బషీరాబాద్ గడ్డ బీఆర్ఎస్ అడ్డ అని పార్లమెంట్ ఎన్నికలల్లో బషీరాబాద్ మండలం నుండి కాసాని జ్ఞానేశ్వర్ గారిని భారీ మెజారిటీ గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, రంగా రెడ్డి, అశోక్ గౌతమ్, మునిందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేత పెద్దపల్లి:రామగిరి



(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

రామగిరి మండలం ఆర్జి 3 ఏరియా ఓసీపీ 2 కు సంబంధించిన ఏజెన్సీ కాంట్రాక్టర్ చిలువేరు వెంకటేశం శుక్రవారం 42 మంది కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేశారు వర్క్స్ 1). సి గ్రూప్ కు సంబంధించిన వర్క్ (అన్ స్కిల్డ్) 28 మంది కాంట్రాక్టు కార్మికులు మరియు 2). టెక్నీషియన్స్ సంబంధించిన వర్క్ పిట్టర్స్ %డ% ఎలక్ట్రిషన్స్ (స్కిల్డ్) 14 మంది కాంట్రాక్టు కార్మికులకు షర్టు (చొక్కా). షూస్. హెల్మెట్ (టోపీ). చేతి గ్లౌజెస్. మాస్కులు. రేడియం జాకెట్. హాస్పటల్ బుక్స్. ఇట్టి కాంట్రాక్టు కార్మికుల అందరికీ ఓసిపి 2 మైన్స్ వద్ద అందివ్వడం జరిగినది.

# బొల్లారం లో బిజెపి గడపగడపకు విస్తృత స్థాయి ప్రచారం

## – బిజెపి జిల్లా మహిళ మోర్చా కార్యదర్శి స్రవంతి రెడ్డి



బొల్లారం (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తి, వైస్సార్ కాలనీ, కెబిఆర్ కాలనీలలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఇంటి ఇంటికి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమానికి
ముఖ్య అతిథులుగా బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు వి. భరత్ చారి, టీ. రవీందర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ బీజేపీ పార్టీకి ఓటు వేసి, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును గెలిపించాలని కోరారు. మీరు వేసే ఓటు దేశ అభివృద్ధి కోసం అని, కావున దేశ ప్రధాని నరేంద్ర మోడికి మద్దత్తు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అఖిల్, మాజీ ప్రధాన కార్యదర్శి రోహిత్ సింగ్,భూత్ అధ్యక్షులు సమ్మయ్య, బి. రాజు, బి.బాల్ సింగ్,అరుణ్ కుమార్, దిలీప్ కుమార్,రాజేందర్ ప్రసాద్,భర్గవి,రిలీవర్స్ మానస, శ్రవణ్, మణికంఠ,సరిత రాజేశ్వరి,భారీ ఎత్తున, మహిళలు,పార్టీకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# తండ్రి జ్ఞాపకార్థంగా ఆలయ గర్భగుడిలో ఫ్లోరింగ్ టైల్స్



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)కల్వచర్ల గ్రామంలోని పురాతనమైన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయ గర్భగుడిలో మామిడి రాజయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు మామిడి హరీష్ ఫ్లోరింగ్ టైల్స్ వేయడానికి ముందుకు రావడం జరిగింది.

దానికి సంబంధించిన పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పంచుకోవాలనే సంకల్పం ఉండడం గొప్ప విషయమని హరీష్ ను మరియు వారి కుటుంబ సభ్యులకు అభినందించారు. మన గ్రామంలోని పురాతనమైన రెండు ఆలయాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య,వేము అంజి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

- **పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి ఎన్నికల ప్రచారం నిలిపివేయాలి**
- **పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
- **వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
- **లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**




భద్రాద్రి కొత్తగూడెం
లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారం ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని, మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియ జేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు.

ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకియ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు.

పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎం.సి.ఎం.సి. కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, వాటిపై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారుప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల, మోడల్ , యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు.

పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.

పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించా లని, రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం నిర్వహించే మాక్ పోల్ నివేదిక, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన టేబుల్లు ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ వన్నీ అబద్ధాలు

## మంద కృష్ణ మాదిగ రద్దు ఉండదని మోడీ తెలిపారు

- మాదిగ బిడ్డల భవిష్యత్తు కోసం.. బిజెపిని గెలిపించాలి
- కేసీఆర్, రేవంత్ ఇద్దరూ మోసగాళ్ళే
- మోడీ తోనే అభివృద్ధి-సామాజిక న్యాయం
- వినోద్ రావు గెలుపునకు మంద కృష్ణ మాదిగ పిలుపు




ఖమ్మం జిల్లా

ఇప్పటివరకు అనేక పార్టీలు మాదిగలను మోసం చేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రమే మాదిగలకు అండగా నిలిచారని, మాదిగ బిడ్డల భవిష్యత్ కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును గెలిపించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల రద్దంటూ కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని చెప్పారు. మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ మోసగాళ్లేనని చెబుతూ వారిద్దరూ మాదిగల గురించి, తన గురించి గతంలో అన్న వీడియో క్లిప్స్ ను వినిపించారు. బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటువేయవద్దని మాదిగలకు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు అండగా ఉన్న బీజేపీ కే మాదిగల మద్దతు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల సంయుక్తంగా బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఖమ్మం లో నిర్వహించిన భారీ సదస్సుకు హెలికాప్టర్ లో వచ్చిన అయన ముఖ్యఅతిథిగా హాజరై గంట పాటు ఉద్విగ్నంగా మాట్లాడారు. వడదెబ్బ కారణంగా జ్వరంతో ఉన్నప్పటికీ వినోద్ రావు మందకృష్ణ మాదిగకు హెలిప్యాడ్ లో ఘన స్వాగతం పలికి అయన సమక్షంలో జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మంద కృష్ణ మాదిగ, వినోద్ రావు అనుకూల నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది.

కర్ణాటక, తమిళనాడు, ఏపీ, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కూటమి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం వల్ల ఖమ్మం రావడంలో ఆలస్యమైందని ఎలాగైనా ఖమ్మం రావాలని పట్టుబట్టి వచ్చినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. సోదర సమానుడైన బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావు గెలిపించాల్సిన బాధ్యత మాదిగ సమాజంకు ఉందని అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ ఈసారి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఇతర పార్టీలకు ఓటు వేసినా మనకు మేలు జరగలేదన్నారు.

మోడీ ని ప్రధాని చేయాలంటే ఖమ్మం అభ్యర్థి తాంర్ద వినోద రావు కూడా గెలవాలన్నారు. బిజెపి గెలుపు మాదిగల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా జాతి బాగుపడాలంటే బిజెపికి ఓటు వేయాలన్నారు. మాదిగలకు గతంలో ఏదైనా మేలు జరిగిందంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలోనని వివరించారు. 30 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నానని చెప్పారు. పార్లమెంట్ సభ్యుని ఎంపీ హెూదా కంటే
ఏబిసిడి వర్గీకరణ ముఖ్యమన్నారు. రాజ్యసభను కూడా తిరస్కరించానన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్, రాహల్ గాంధీ వర్గీకరణ కోసం ఎటువంటి మేలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత మోసగాడో ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అంతే మోసగాడని మండిపడ్డారు. పూటకొక రాజకీయం చేస్తారని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక వాగ్దానాలు చేశారని వాటిని అమలు చేయలేదని విమర్శించారు. దళిత సీఎం చేయలేదని, డిప్యూటీ సీఎం రాజయ్య ను బర్తరఫ్ చేశారని, దళితులకు భూ పంపిణీ చేయలేదన్నారు. వాటిని ప్రశ్నించినందుకు కక్ష కట్టి రెండుసార్లు జైల్లో పెట్టించారని మండిపడ్డారు. జైల్లో ఉన్న విషయాన్ని నాడు అసెంబ్లీలో బిజెపి ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడారని తెలిపారు. ఆ సమయంలో కెసిఆర్ అహంకారతో మాట్లాడుతూ వందకు వంద శాతం కృష్ణ మాదిగను అణిచివేస్తామని మాట్లాడారని ఆ వాయిస్ ను కృష్ణ మాదిగ సభలో వినిపించారు. అంతేగాక కెసిఆర్ తన మంత్రివర్గంలో మాదిగలో ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ప్రధాన మంత్రి మోడీ హయాంలో మాదిగ బిడ్డలైన చిత్రదుర్గ ఎంపీ నారాయణస్వామి నీ కేంద్ర మంత్రి చేశారని, తమిళనాడులో ఎమ్మెల్యే గా ఓడిపోయిన మురుగన్ ను కేంద్ర మంత్రి చేశారని వివరించారు. సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానంలో జడ్పిటిసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే , ఎంపీగా గెలిచేందుకు మాదిగలు ఎంతో సహకరించారని ఓ సదస్సులో ఆయనే స్వయంగా చెప్పారని చెప్పారని కృష్ణ మాదిగ సంబంధిత ఆడియో వాయిస్ ను సభలో వినిపించారు. ఆయన ఎదుగుదలకు మాదిగలు కారణమైతే పార్లమెంట్ ఎన్నికల్లో దామాషా ప్రకారం పెద్దపల్లి, నాగర్ కర్నూల్, వరంగల్ ఎంపి స్థానాలు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక మాదిగలకు రావాల్సిన సీట్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జూలై 8న వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడీని కలిసి
వర్గీకరణ కోసం వినత్రి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే ఆయన చదివి వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. అయితే ఈ విషయాన్ని తన కుల సంఘం సదస్సుకు వచ్చి చెప్పాలని కోరడంతో నవంబర్ 11 హైదరాబాద్ లోని సదస్సుకు వచ్చి చెప్పారని గుర్తు చేశారు. కోర్టు జడ్జిమెంట్ త్వరలోనే వస్తుందని కృష్ణ మాదిగ తెలిపారు. మాదిగ బిడ్డల వంద తరాల భవిష్యత్తు కోసం బిజెపికి అండగా నిలవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోను మాదిగలకు ఎంపీ సీట్లు ఇచ్చారని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ తనకు రాజ్యాంగం అంటే బైబిల్, కురాన్ భగవద్గీత మూడు కలిపినంత సమానమన్నారు. తన ఊపిరి ఉన్నంతవరకు రాజ్యాంగం మార్చేది లేదని, రిజర్వేషన్





జోలికి వెళ్ళేది లేదని తేల్చి చెప్పారన్నారు. అయినా ప్రతిపక్షాలు వారికి ఎటువంటి సమస్య దొరకక రిజర్వేషన్ రద్దు అంశాన్ని గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.

నెహ్రూ నుంచి మన్మోహన్ వరకు అగ్రకులాల ప్రధాని చేశారని, బిజెపి పార్టీ మాత్రమే ఓబిసి అయిన మోడీ ని ప్రధాని చేశారన్నారు. అలాంటి వ్యక్తి రిజర్వేషన్లను ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. భారత్ మాతాకీ జై అంటూ స్త్రీలను గౌరవించి 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తు చేశారు. దళిత, గిరిజన , బలహీన వర్గాలను తప్పు దోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని కృష్ణ మాదిగ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగం బలహీన పడిందన్నారు. జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం దేశం మొత్తం అమలు చేసేందుకు మోడీ కృషి చేశారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు న్యాయం చేసేది బిజెపి మాత్రమే అన్నారు. పదేళ్లలో మన్మోహన్ 10 ఏళ్ల మోడీ పాలన పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. ఓ
దళిత బిడ్డ, ఆదివాసి బిడ్డ ను మోడీ హయాంలో రాష్ట్రపతి చేశారన్నారు. ప్రధాన మంత్రి మోడీ మంత్రివర్గంలో 77 మంది లో 47 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలే అన్నారు. పాకిస్తాన్ ఆటలు సాగనివ్వలేదని, భవిష్యత్తులో చైనా ను ఎదుర్కొనేది మోడీ మాత్రమే అన్నారు.

మూడోసారి ప్రధానిగా మోడీ కావాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందన్నారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోద్ రావు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం అభినందనీయమన్నారు. ఆయనను హమారా చోట బాయ్ అని ప్రధాని మోడీ అక్కున చేర్చుకుంటారని తెలిపారు. ప్రజల మధ్య ఉండి పోరాడే వారు విజయం సాధిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి,



టిడిపి, జనసేన ఎంఆర్పిఎస్ వంటి మంచి మనసు ఉన్న వారు ఒక్కటి అవుతున్నారని అన్నారు.

మన గర్వం పడేటట్టు ఖమ్మం లేదని సమగ్ర అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందన్నారు. ఇక్కడ
సమస్యల కంటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గెలిస్తే వారి కుటుంబం ఆస్తులు పెరుగుతాయని మన జీవితాలు బాగుపడమన్నారు. మన జీవితాలను మనమే బాగు చేసుకుందామని , గ్రామాలు పట్టణాలు
కూడా బాగు చేసుకోవాలన్నారు. పది మంది కేంద్ర మంత్రులు తనకు స్వయంగా తెలుసని, 100 మంది ఐటీ ఇండస్ట్రీస్ వారితో మాట్లాడి ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఇప్పుడే మా పార్టీ అధ్యక్షుడు చెప్పారని కాంగ్రెస్ పోలింగ్ కోసం పైసలు పంచుతుంటే బిజెపి వారు ఎన్నికల ప్రచారానికి వెళ్తే స్థానిక ప్రజలే స్వచ్ఛందంగా సహాయం చేస్తామని ముందుకు రావడం ఓటర్లు గమనించాలన్నారు. గతంలో పాలన చేసిన కాంగ్రెస్ కు చేతకాక మాయమాటలు చెబుతూ రిజర్వేషన్లు రద్దని ప్రచారం చేస్తుందని అటువంటిది ఏమీ ఉండదని మోడీ హామీ ఇచ్చారని వినోద్ రావు తెలియజేశారు. ప్రత్యేక హెలికాప్టర్లో ఖమ్మం చేరుకున్న కృష్ణ మాదిగ సదస్సు అనంతరం వరంగల్ వెళ్లిపోయారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, సీనియర్ నాయకుడు దేవకి వాసుదేవ్ రావు, దళిత మోర్చా అధ్యక్షుడు సుదర్శన్, టిడిపి నాయకులు కేతినేని హరీష్, స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి ఉపాధ్యక్షుడు అశోక్ , హనుమంతరావు, నాగరాజు, నరసింహారావు, ఎం ఎస్ పి నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికను వెల్లడించిన వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు

తిరువూరు వైయస్సార్ పార్టీ అధికారం లోకి రాగానే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల మేనిఫెస్టోనితిరువూరు నియోజకవర్గ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసువైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. తిరువూరు పట్టణం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు కృషిచేయుట,స్మార్ట్ సిటీగా తిరువూరును అభివృద్ధి చేయుట,

తిరుపూరు పట్టణంలో 100 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణము చేయుటకు కృషి చేయుట, తిరువూరు నియోజకవర్గములో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకి శిక్షణ ఇప్పించుట,

తిరువూరు నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చడంతోపాటు మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుచేయుటకు కృషి చేయుట,

వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు



కృషిచేసి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి స్థానిక నిరుద్యోగ యువతకు వుద్యోగ అవకాశాలు కల్పించుటలో కృషిచేయుట,
హైదరాబాద్- విశాఖపట్టణం గ్రీన్ఫీల్డ్ హైవే నుండి తిరువూరు నియోజకవర్గ రహదారులను అనుసంధానం చేయుట,
తిరువూరు నియోజక వర్గములో కార్మికుల ఉపాది కొరకు లెదర్ పార్క్ ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలు నల్లగట్ల స్వామి దాసు వెల్లడించిన మేనిఫెస్టోలో ఉన్నాయి.

# చేవెళ్ల పార్లమెంటులో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

### జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా.

రాజేంద్రనగర్ ఎన్నికల సమీపిస్తున్న కొద్ది బిజెపి పార్టీ ప్రచారంలో గల్లి గల్లి లో దూసుకుపోతుంది రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా ఆధ్వర్యంలో బిజెపి గడప గడపకు ప్రచారం, ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల వద్దకు చేరాయి ప్రజలు మోదిని గుర్తించారు భారీ మెజార్టీతో మోదీ గెలవడం ఖాయం అన్నారు 50 ఏళ్లు చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకుప్రధానమంత్రి అభ్యర్థి ఎవరు ప్రకటించకచ లేదు అంటూ ఎదవ చేశారుటిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అవినీతి ఆరోపణలు ఎదుర్కొం టూన్నారు,కొండ విశ్వేశ్వర్ రెడ్డి వంశపారంపరంగా రాజకీయ అనుభవంతో ప్రజాసేవలను ఎదిగిన కుటుంబమని మచ్చలేని మనిషి అంటూ ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమె ంటుకు పంపిస్తే కేంద్రమంత్రి అవుతారన్నారు కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి కావాలంటే మన ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కీ ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని

బైట్:నందకిషోర్ గుప్తా, రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు



## సంపాదకీయం


### అధికార పార్టీ జేబుసంస్థగా

# ఎన్నికల కమిషన్ !

రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా..లేనప్పుడు మరోలా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ను జేబు సంస్థగా మార్చుకుంటున్న తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. ప్రస్తుతం మనదేశంలో ఎన్నికల వ్యవస్థ మేడిపండు చందంలా తయారయ్యింది. ఎన్నికల నిర్వహణ అన్నది ఓ ఫార్సులా తయారయ్యింది. డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ ఎన్నికల్లో గెలవ గలుగుతున్నారు. సామాన్యులు, మేధావులు, సమాజంలో పేరు ప్రతిష్టలు ఉన్న వారు ప్రజా ప్రతినిధులుగా గెలవడం సాధ్యం కావడంలేదు. రౌడీలు,గూండాలు,హంతకులు డబ్బులు వెదజల్లుతూ.. ఓట్లను కొనుగోలు చేస్తూ గెలుస్తున్నారు. దీంతో నిరంకుశ ప్రభుత్వం ఏర్పడి..ఈసంస్థ స్వేచ్ఛను,సమగ్రతను దెబ్బతీస్తున్నా యి. ఎన్నికల కమిషన్ అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి. అది పకడ్బందీగా ఎన్నికలను నిర్వహిస్తూ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా ఉండాలి. అది నిర్వీర్యం అయితే అధికారంలో ఉన్న పార్టీలు స్వారీ చేస్తాయి. ఎన్నికల సంఘం ఎంత నిజాయితీగా, నిర్భీతిగా, నిరంకుశంగా పనిచేస్తే మన వ్యవస్థ అంత పటిష్ఠంగా ఉండగలుగు తుంది. ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని రెండేళ్ల క్రితమే సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు మనం గమనించవచ్చు. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదన్న నిబంధన కూడా ఉండాలి. గతంలో శేషన్ ఒక్కడే ఒంటిచేత్తో ఎన్నికల సంఘాన్ని నడిపారు. ఎన్నికల వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఉన్న చట్టాలతోనే ఆయన నిజాయితీతో ముందుకు సాగారు. దీంతో ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా సాగింది. ఆయన తరవాత అలాంటి ప్రయత్నాలు ఎక్కడా జరగడం లేదు. అంతెందుకు ఇప్పటికీ పటిష్టమైన ఓటరు కార్డు విధానం లేదు. పాన్ కార్డు, ఆధార్ కార్డు పటిష్టంగా ఉన్నప్పుడు ఓటరు కార్డు ఎందుకు ఉండకూడదన్న ఆలోచన ఇసి చేయడం లేదు. ఇటీవల కాలంలో భారత ఎన్నికల కమిషన్ తీసుకున్న కొన్ని చర్యలు, అనుసరించిన వైఖరులు...వివాదాస్పదం అయ్యాయి. స్వేచ్ఛగా,సక్రమంగా ఎన్నికలు నిర్వహించే పర్యవేక్షణ కొరవడింది. నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు. గత కొన్నేళ్ళుగా, ముఖ్యంగా మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగానే ఎన్నికల సంఘం వ్యవహరించడం కనిపిస్తోందన్న విమర్శలు బలపడ్డాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలను అనుసరించి ఎన్నికల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి. స్వతంత్రంగా నడిచే సంస్థలా చేయాలి. ఎవరు కూడా వేలు పెట్టరాకుండా చేయాలి. తప్పుచేస్తే ప్రధాన మంత్రిపై సైతం చర్యలు తీసుకునేంత సత్తా ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశానికి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తుల ఎంపిక అవసరమని కూడా పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకానికి ప్రస్తుతం నడుస్తున్న వ్యవస్థ సరికాదని, కొలీజియం లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజరు రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేశ్ రారు, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఎన్నికల సంఘం విధుల పైనా ధర్మాసనం లోతుగానే చర్చించింది. ప్రధానికి వ్యతిరేకంగా ఆరోపణలు వచ్చాయనుకుందాం. సిఇసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సిఇసి బలహీనంగా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోలేరు కదా అని ధర్మాసనం పేర్కొంది. సిఇసి ఉన్నత స్థానం రాజకీయ ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని కూడా అభిప్రాయపడింది. అంటే స్వతంత్రంగా ఉండాలి. కానీ అలా జరగడం లేదు. సుప్రీం సిజెఐ సభ్యుడిగా ఉండాలన్న సూచనను కేంద్రం పక్కన పెట్టింది. అందువల్ల ఇది పూర్తిగా వ్యవస్థ విచ్ఛిన్నం కిందకే వస్తుందని కూడా గమనించ వచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా.. ఆ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టు కోవాలనుకుంటోంది. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం కూడా అన్ని విషయాల్లో తమకు 'యస్' అంటూ తలూపే వ్యక్తినే సిఇసిగా నియమిస్తోంది. అందువల్ల అది స్వతంత్ర సంస్థ ఎలా అవుతుందని గుర్తించాలి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి నియామకం కోసం సమ్మిళిత పక్రియ అవసరం. ఈ నియామకం కోసం ఏర్పాటు చేసే కమిటీలో సిజెఐను కూడా సభ్యుడిగా చేర్చాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడినా మోడీ ప్రభుత్వం తిరస్కరించింది. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో అనేకచోట్ల నుంచి పుంఖానుపుంఖాలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా చర్యలు మాత్రం కొంతమేరకే తీసుకుంటున్నారు. అందుకే ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు ఇ.సి కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదు. పార్లమెంటుకు లేదా అసెంబ్లీకి సభ్యులుగా వీరిని రాజకీయ పార్టీలు నామినేట్ చేయరాదు. ఇలా కఠిన నిబంధనలతో జవాబుదారీగా ఉండే విధంగా కమిషనర్లను ఎంపిక చేయాల్సి ఉంది.

# ఉచితపథకాలపై సమగ్ర చర్చ జరగాలి

- ఇసి పరిధిలోనే ఎన్నికల విధానాలు ఉండాలి
-అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలి
-ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు పటిష్టంగా జరగాలి




న్యూఢిల్లీ,మే10 రాజకీయ పార్టీల ఉచితహామీలపై గతంలోనే సుప్రీంలో చర్చ జరిగింది. ఇది ఇసి పరిధిలోనే ఉండాలి. ఉచిత హామీలను ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పరిధిలో ఉండాలి. ఒకవేళ ఉచిత పథకాలు ప్రకటిస్తే దానికి ఆర్థికంగా అమలుకు ఉండే అవకాశాలను ప్రతిపాదించాలి. అయితే ఇప్పుడు ఉచిత పథకాలే ప్రధాన ఆకర్షణగా మారాయి. ఒకరిని మించి ఒకరు పోటీపడి ఉచిత హామీలు ఇస్తున్నారు. కాంగ్రెస్ మహిళల ఖాతాల్లో లక్ష వేస్తామని అంటోంది. ఎపిలో జగన్ బటన్లు నొక్కాను కాబట్టి నాకే ఓటేయాలని అంటున్నారు. అంతకుమించి అన్నట్లు చంద్రబాబు పథకాలు ప్రకటించారు. ఇవన్నీ ఆర్థికంగా సాధ్యమా లేదా అన్నది ఆలోచించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఇలాంటి హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చింది. కెసిఆర్ కూడా ఉచిత పథకాలతో ఖజానా గుల్ల చేశారు. ఎపిలో జగన్ అప్పులకుప్ప చేశారు. మొత్తంగా ఉచితపథకాలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా కంట్రోల్ చేసేదెవర్న ప్రశ్న వేధిస్తోంది. ఇటీవల రాజకీయ పార్టీలు ఈ దురదృష్టకరమైన ధోరణిని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ఇస్తామంటూ చేసే హామీలు, వాగ్దానాలనేవి తమ పరిధిలోకి రావంటూ ఇ.సి సుప్రీం కోర్టులో గతంలో తన వైఖరి స్పష్టం చేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా కూడా తమ అధికారాలను ఉల్లంఘించి వ్యవహరించడమే అవుతుందని పేర్కొంది. ఎన్నికల నిబంధనా వళిని సవరించాలని ఆలోచిస్తున్నామని, రాజకీయ పార్టీలు చేసే ఎన్నికల వాగ్దానాలు, వాటి ఆర్థిక పర్యవసానాల వివరాలను వెల్లడించే ప్రొఫార్మాను ప్రవేశ పెట్టాలను కుంటున్నామంటూ రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం గతంలో తెలియచేసింది. పైగా, రాజకీయ పార్టీలు తాము ఇచ్చే హామీలను నెరవేర్చేం దుకు అవసరమయ్యే అదనపు వనరులను ఎలా సమీకరిస్తారో కూడా తెలియ చేయాల్సి వుంటుందని పేర్కొంది. ఈ రీతిలో ప్రజలకు రాజకీయపార్టీలు ఇచ్చే హామీల విషయంలో జోక్యం చేసుకోవ మనేది... విజ్ఞతతో కూడి ఉండాలి. ఆర్థికసుస్థిరత అన్నది రాజకీయ పార్టీ విధానాన్ని నియంత్రించే ప్రయత్నమే. ఇటువంటి ఎన్నికల వాగ్దానాలను సమీక్షించాల్సిన పని ఇ.సి కి లేదు. కానీ, ఇటువంటి చర్య తీసుకోవడం ద్వారా, కొద్ది మాసాల క్రితం సుప్రీం కోర్టులో తాను తీసుకున్న వైఖరికి పూర్తి భిన్నంగా, ప్రధాని ఆదేశాలను నెరవేరుస్తున్నారన్న ఆరోపణలను మూటగట్టుకునే రీతిలో ఇ.సి వ్యవహరించింది. ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిపాదించిన ఎన్నికల బాండ్ల పథకానికి వ్యతిరేకంగా ఇ.సి నిర్ద్వంద్వంగా తన వైఖరిని తెలియచేసింది. ఎలాంటి పారదర్శకత లేని ఈ వ్యవస్థ గురించి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ఇటువంటి అజ్ఞాత నిధులు, విరాళాలు స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికల నిర్వహణను ఎలా దెబ్బతీస్తాయో తెలియచేసింది. ఇకపోతే ఎన్నికల్లోకి అజ్ఞాతంగా వచ్చిపడే నిధుల ప్రవాహాన్ని ఎలా అడ్డుకోవాలనేది తీవ్రంగా ఆలోచించాలి. రాజకీయ పార్టీలు అందుకునే విరాళాలను బహిర్గతం చేయాలి. రూ.20 వేలకు పై బడిన విరాళాలకు రాజకీయ పార్టీలు మూలం ప్రకటించాలని చట్టం పేర్కొంటోంది. అయితే, రూ.2 వేలకు పైబడిన విరాళాలు వచ్చినా వాటిని కూడా ప్రకటించేలా ఈ చట్టాన్ని సవరించాలని గతంలోనే న్యాయశాఖ మంత్రికి ఇ.సి లేఖ రాసింది. రూ.2 వేల కన్నా తక్కువ మొత్తంలో అజ్ఞాతంగా వచ్చిన విరాళాలపైనా ఆంక్షలు విధించాలని ఇ.సి భావిస్తోంది. పాలక పార్టీకి విధేయంగా వుండడానికి సదా సన్నద్ధంగా వుండే కార్పొరేట్లు, చీకటి వ్యాపారుల నుండి పెద్ద మొత్తంలో నిధులు సమీకరించడమన్నది ఆగిపోవాలి. అలాగే ఇవిఎంలపై ఉన్న అనుమానాలు తొలగి పోవాలి. ఇవిఎంలలో వేసిన ఓటు, వివిప్యాట్లకు సరిపోతుందా లేదా అన్నది తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది. ఓటేసిన వారికి ఆ హక్కు ఉంది. కానీ ఎన్నికల సంఘం కూడా దీనికి అంగీకరించే స్థితిలో లేదు. ఇకపోతే గతంలో ఎన్నడూ లేనంతగా ఎన్నికల సంఘం అభాసుపాలవు తోంది. ఇవిఎంలు మొరాయించడం మొదలు, ఓటింగ్ శాతంలలో తేడాలు రావడ, వేసిన ఓట్లకన్నా కౌంటింగ్‌లో ఎక్కువ లెక్కకు రావడం వంటి అంశాలు ఇసి నిజాయితీని శంకించేలా చేస్తున్నాయి. వీవీప్యాట్ల లెక్కింపుపై ఇంతవరకు మార్గదర్శకాలు జారీ చేయలేదు. నిజానికి దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. ఎన్నికల్లో ధన బలం వినియో గాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమల య్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. ఇకపోతే గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లకు లెక్కించిన ఓట్లకు మధ్య తేడా వచ్చింది. అలాగే దాదాపు 25 లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. మొత్తంగా ఇలాంటి అక్రమాలు అవకతవకలు బయట పడుతున్నాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతు అవుతున్న పట్టింపు లేకుండా పోయింది. ఇలా ఉత్పన్నమైన సమస్యలకు అనుమానా లకు ఇసి వద్ద సమాధానం లేదు. వీటికి సమాధానం చెప్పగలిగేలా ఇసి జవాబుదారీగా ఉండేలా చట్టాలు రూపొందించాలి.

# కోడ్ ఉల్లంఘన చర్యలు అంతంతమాత్రమే

## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ఇసి- విపక్షాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న ఆరోపణలు

న్యూఢిల్లీ,మే10 ప్రధాని తన ఎన్నికల ప్రసంగాలలో అనేక సార్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై ఎన్నికల సంఘం ఎలాంటి చర్య తీసుకోవడంలేదు. హోంమంత్రి, ప్రధానుల విషయంలో ఓ రకంగానూ ఇతరల విషయంలో మరో రకంగానూ వ్యవహరిస్తోందని ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి. కెసిఆర్ ప్రసంగాలపై చర్యలు తీసుకున్న ఇసి 48 గంటలపాటు ప్రచారంలో పాల్గొనకుండా ఇటీవల ఆంక్షలు విధించింది. ఇది స్వాగతించాల్సిందే. అయితే అన్ని పక్షాలకు ఇలాగే జరగాలి. ఇక్కడ అధికార, విపక్షం అన్న తేడా కనిపించరాదు. గతంలో పలు సందర్భాల్లో విపక్షాలు వీటిని ప్రస్తావించాయి. ఈ విషయంపై అనేక మంది ఫిర్యాదు చేసినా, కమిషన్ వీటిని ఏ మాత్రం పట్టించుకోలేదు, చర్య తీసుకోలేదు. నేతల ఎన్నికల ప్రచారం,విద్వేష ప్రసంగాలపై కట్టడి ఉండాలి. ఈ క్రమంలో గతంలో సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను నిలదీయటంతో ఆదిత్యనాథ్, మాయావతి, ఆజంఖాన్, మేనకా గాంధీ వంటి నేతలను రెండు లేదా మూడు రోజుల పాటు ప్రచార పక్రియ నుండి నిషేధించింది. అయితే ప్రధాని నరేంద్ర మోడీపై ఎటువంటి చర్యా తీసుకోలేదు. కమలం గుర్తున్న మీట నొక్కితే అది సైనికుల్ని నిద్ర లేపుతుందని కూడా గతంలో ఓ మారు ప్రధాని మోడీ చెప్పడం కోడ్ ఉల్లంఘనగానే పరిగణించాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాని పదేపదే ఉల్లంఘించటంపై కమిషన్ నిర్లిప్తతను నిలదీస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు వివరణ ఇవ్వాలని ఆదేశించినా అప్పట్లో ఇసి పెద్దగా స్పందించ లేదు. పైగా ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి, లేదా ప్రజా ప్రాతినిధ్య చట్ట ఉల్లంఘన జరగలేదని ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలో సైనిక దళాల ప్రస్తావన తీసుకు రావద్దని రాజకీయ పార్టీలకు ఇ.సి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మోడీ తన ఎన్నికల ప్రచార సభల్లో ఇందుకు విరుద్ధంగా సైనిక దళాలను ప్రస్తావిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్న ఫిర్యాదులపై స్పందించేందుకు కమిషన్ ఏకపక్షంగా నిరాకరిస్తూ వస్తోంది. ఇప్పటి వరకూ మూడు దశల ఎన్నికలు పూర్త య్యాయి. నాలుగోదశ సోమవారం జరుగబోతోంది. తనకు అందిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యా తీసుకోకుండా ఎన్నికల కమిషన్ మోడీకి స్వేచ్ఛ కల్పించింది. కేంద్రంలోనూ, వివిధ రాష్ట్రాల్లోనూ అధికారంలో వున్న బిజెపి తప్పులపై ఇ.సి నిర్లిప్త ధోరణితో వ్యవహరిస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. భారత ప్రజాస్వామ్య ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోడీకి, అధికార పార్టీకి కొమ్ముకాస్తోందన్న విమర్శలపై ఎలాంటి స్పందనా లేదు. మోడీ, అమిత్‌షా ద్వయం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బాహాటంగా ఉల్లంఘిస్తున్నారని ప్రతిపక్షాలు, మీడియా, ప్రజలు కోడై కూస్తున్నా, ఎన్నికల కమిషన్‌కు చీమ కుట్టినట్టు కూడా లేదు. రాజ్యాంగం ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని రాజకీయ పార్టీలను,అధికారంలో ఉన్న వారి ఒత్తిళ్లకు తలొగ్గి పక్షపాతంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తున్నది. ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలకు, అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించడంలో ఎన్నికల కమిషన్ ఘోరంగా విఫలమైంది. ప్రధాని మోడీకి ఒక నీతి, ఇతరులకు మరో నీతి అన్నట్టుగా వ్యవహరిస్తున్నదని ప్రదాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఆరోపిస్తోంది. భారత్ వంటి అతిపెద్ద దేశంలో అంపైర్ పాత్ర పోషించాల్సిన ఎన్నికల సంఘమే ఉద్దేశపూర్వకంగా పక్షపాతంతో వ్యవహరిస్తున్నదని విపక్షాలు పదేపదే ఆరోనిస్తున్నాయి.

# సింహాచలం అప్పన్న నిజరూప దర్శనం

విశాఖపట్టణం,మే10: వైశాఖ శుద్ధ తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలంలో చందనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేకువజామున ఒంటి గంటకు సుప్రభాత సేవతో అప్పన్న స్వామిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి దేహంపై ఉన్న చందనాన్ని తొలగించి నిజరూపంలోకి తీసుకొచ్చారు. వేకువజాము నుంచే సింహగిరిపై భక్తులు బారులు తీరారు. గోవింద నామాలతో సింహాచల పుణ్యక్షేత్రం మారుమోగుతోంది. ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం అప్పన్న స్వామి చందనోత్సవం సందర్భంగా స్వామి భక్తులకు నిజరూప దర్శనం ఇస్తున్నారు. ఆలయ అనువంశీ ధర్మకర్త అశోక్‌గజపతి రాజు కుటుంబ సభ్యులు తొలి పూజ చేసుకున్నారు. అలాగే స్వరూపానంద



సరస్వతి, దేవదాయ శాఖ, అధికారులు, పలువురు న్యాయమూర్తులు.. స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారి జాము మూడు గంటల నుంచి ఆలయ అధికారులు సాధారణ భక్తులకు దర్శనం కల్పించారు. గత ఏడాది ఇబ్బందుల నేపథ్యంలో ఈసారి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్వామివారి నిజరూప దర్శనం చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు. కాగా స్వామి వారి నిజరూపాన్ని భక్తులు దర్శించుకునేందుకు ఈ నేల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు టికెట్లు విక్రయించారు. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న చందనోత్సవం నిర్వహిస్తున్నారు. స్వామివారి నిజరూప దర్శన టికెట్లు రూ.300, రూ.వెయ్యి టికెట్లు బ్యాంకుల ద్వారా, సింహగిరిపై టికెట్ల విక్రయ కేంద్రాల ద్వారా భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ టికెట్లు లేని భక్తులు ఉచిత దర్శనం క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకోవచ్చు. సింహాద్రి అప్పన్నకు అక్షయ తృతీయ రోజున జరిగే చందనోత్సవం చాలా విశిష్టమైనది.




## గూగుల్, యాపిల్‌కు పోటీగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ స్టోర్

మొబైల్ గేమ్స్ విషయంలో గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్‌దే హవా. ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా ఈ గేమ్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలంటే ఈ రెండు స్టోర్లే దిక్కు.అతిపెద్ద గేమింగ్ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్.. మొబైల్ గేమింగ్ మార్కెట్‌లో మాత్రం వెనుకంజే. ఇప్పుడీ కంపెనీ సొంత మొబైల్ గేమింగ్ స్టోర్‌ను ప్రారంభించబోతోంది. ఎక్స్‌బాక్స్ మొబైల్ గేమింగ్ స్టోర్ ద్వారా గూగుల్, యాపిల్‌కు గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.బ్లూమ్‌బెర్గ్ టెక్నాలజీ సమ్మిట్‌లో మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఎక్స్‌బాక్స్ ప్రెసిడెంట్ సారా బాండ్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని పంచుకున్నారు. మైక్రోసాఫ్ట్‌కే చెందిన క్యాండీ క్రష్, మైన్ క్రాఫ్ట్ వంటి గేమింగ్ యాప్స్‌తో





తొలుత వెబ్ ఆధారిత గేమింగ్ స్టోర్‌ను లాంచ్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది జులైలో ఈ యాప్ స్టోర్ అందుబాటులోకి రానుందని చెప్పారు.

# ఫోన్ పే బంపర్ ఆఫర్.. ఉచితంగా 2 వేలు

## ఈ ఒక్క రోజు మాత్రమే!

గతంతో పోల్చితే క్రమంగా ఆన్ లైన్ ట్రాన్సాక్షన్స్ చేసే వారు పెరుగుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో సేవలు అందించే గూగుల్ పే, ఫోన్ పే లాంటి సంస్థలు కస్టమర్ల కోసం పలు ఆఫర్స్ కూడా అందిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది ఫోన్ పే.ఫోన్ పే ద్వారా కేవలం లావాదేవీలే కాదు.. పలు ముఖ్యమైన పేమెంట్స్ కూడా చేయొచ్చు. అదేవిధంగా బంగారాన్ని డిజిటల్ రూపంలో కొనే సదుపాయం కల్పించింది ఫోన్ పే. ఈ నేపథ్యంలోనే అక్షయ తృతీయ పండగను పురస్కరించుకొని తాజాగా తన వినియోగదారులకు గోల్డెన్ ఛాన్స్ ఇచ్చింది ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ ఫోన్ పే.




అక్షయ తృతీయ 2024 సందర్భంగా స్పెషల్ క్యాష్ బ్యాక్ ఆఫర్ ప్రకటించింది ఫోన్ పే. నేడు అనగా మే 10న ఫోన్‌పే ద్వారా 24%ఎ% డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తే 2 వేల రూపాయల వరకు అష్యూర్డ్ క్యాష్ బ్యాక్ పొందవచ్చు అని తెలిపింది. అయితే దీనికి కొన్ని కండీషన్స్ కూడా పెట్టారు. ఫోన్ పే కస్టమర్లు కనీసం రూ.1000 గోల్డ్ కొనుగోలు చేస్తేనే ఈ ఆఫర్ వర్తిస్తుందని ఫోన్ పే తెలిపింది. యూపీఐ, యూపీఐ లైట్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, వ్యాలెట్‌లు, గిఫ్ట్ కార్డ్ సహా చేసిన పేమెంట్‌లపై క్యాష్‌బ్యాక్ అందుకోవచ్చు.

ఇప్పుడు ఫోన్ పే ద్వారా గోల్డ్ ఎలా కొనొచ్చో చూద్దాం. ముందుగా ఫోన్ పే ఓపెన్ చేసి రీఛార్జ్ అండ్ పే బిల్స్ అనే విభాగంలోకి వెళ్ళాలి. అక్కడ గోల్డ్ అనే ఆప్షన్ ఎంచుకొని బై వన్ టైమ్ ను ఎంచుకోవాలి.




బై ఇన్ రూపీస్ ను ఎంపిక చేసుకుని, 24 క్యారెట్స్ బంగారాన్ని కొనుగోలు చేయడానికి కనీసం రూ.వెయ్యి చెల్లించాలి. అప్పుడు మీ ఆర్డర్‌ను మరోసారి పరిశీలించి, ఆపై ప్రోసీడ్ అండ్ పే పై క్లిక్ చేస్తే సరిపోతుంది.

# ఇప్పుడు చౌకగా సూపర్ ఫాస్ట్ ఇంటర్నెట్..

## టాటా, బీఎస్ఎన్ఎల్ మాస్టర్ ప్లాన్




జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియా తర్వాత బీఎస్ఎన్ఎల్ మార్కెట్లోకి ప్రవేశించింది. బీఎస్ఎన్ఎల్ ఆగస్టులో 'మేడ్ ఇన్ ఇండియా' సేవను ప్రారంభించనుంది. సేవను కంపెనీ పరీక్షిస్తోంది. ఇది 40 నుండి 45 %వీఎజూం% వేగాన్ని అందజేస్తుందని పేర్కొంది. 700 స్పెక్ట్రమ్ బ్యాండ్‌లపై పరీక్షించింది.నివేదిక ప్రకారం, పంజాబ్‌లో తన సేవలను ప్రారంభించేందుకు బీఎస్ఎన్ఎల్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టెలికాం పరిశోధన సంస్థడాట్‌తో కూడా సహకరించింది. బీఎస్ఎన్ఎల్ పైలట్ ప్రాజెక్ట్‌తో 8 లక్షల మంది కొత్త వినియోగదారులు నెట్‌వర్క్‌కి జోడించినట్లు బీఎస్ఎన్ఎల్ తెలిపింది.బీఎస్ఎన్ఎల్ సీనియర్ అధికారి మాట్లాడుతూ.. సృష్టించిన కోర్‌తో పంజాబ్‌లోకి చొచ్చుకుపోతుంది. గతేడాది జులైలో దీన్ని నిర్మించి ప్రస్తుతం పరీక్షిస్తున్నారు. నెట్‌వర్క్ కోసం బీఎస్ఎన్ఎల్ టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్, ఐటీఐ నుండి మద్దతు పొందింది. దీని తర్వాత ఈ నెట్‌వర్క్ కి మార్చనుంది. బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను చాలా ప్రాంతాల్లో ఇన్‌స్టాల్ చేసినట్లు తేజస్ నెట్‌వర్క్ తెలిపింది. బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌లో ఇంకా అందుబాటులో లేదు. దేశవ్యాప్తంగా సూపర్‌ఫాస్ట్ ఇంటర్నెట్‌ను అందించేందుకు బీఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్‌ను రూపొందించింది.బీఎస్ఎన్ఎల్ 4జీ, 5జీ సేవల కోసం దేశవ్యాప్తంగా 1.12 లక్షల టవర్లను ఏర్పాటు చేయనుంది. కంపెనీ ఇప్పటికే దేశవ్యాప్తంగా 9 వేల 4జీ సర్వీస్ టవర్లను ఏర్పాటు చేసింది. ఇందులో పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ యుపీ, హర్యానా సర్కిళ్లలో 6 వేలకు పైగా టవర్లు ఏర్పాటు అయ్యాయి. పాత సిమ్ కార్డ్‌లను ఉపయోగించే కస్టమర్‌లు కొత్త నెట్‌వర్క్ నుండి ప్రయోజనం పొందలేరు. దీని కోసం కంపెనీ సిమ్ కార్డును కూడా మారుస్తోంది. అయితే, %దీూచీూ% గత కొన్ని సంవత్సరాలుగా 4%+% సేవలను సపోర్ట్ చేసే సిమ్‌లను అందిస్తోంది.



## గాయమా? వ్యూహమా?

మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చే ఎంఎస్ ధోనీ ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఎక్కువగా లోయర్ ఆర్డర్‌కే పరిమితమవుతున్నాడు.చెన్నై తరఫున చివరి ఓవర్ ఉన్నప్పుడు బ్యాటింగ్‌కు వచ్చి ధనాధన్ షాట్లతో విరుచుకుపడ్డాడు. కానీ, పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఆశ్చర్యపరిచాడు. తొలి బంతికే క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. దీంతో ధోనీ స్థానంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చ జరిగింది. భారత మాజీ క్రికెటర్లు కొందరు అతడికి బదులు మరొక పేసర్‌ను తీసుకుంటే బాగుండేదన్న అభిప్రాయమూ వ్యక్తంచేశారు. అసలు ధోనీ ఎందుకు అలాంటి నిర్ణయం తీసుకున్నాడనే దానికి 'గాయం' కూడా కారణమనేవారూ లేకపోలేదు. ఆ జట్టు వ్యూహాత్మకంగా ఇలాంటి నిర్ణయం తీసుకుందనేది కొందరి వాదన. ధోనీ బ్యాటింగ్ స్థానంపై చెన్నై ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. ఇవాళ గుజరాత్‌తో చెన్నై తలపడనున్న నేపథ్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఫ్లెమింగ్ మాట్లాడాడు."ప్రస్తుత సీజన్‌లో సిక్స్‌లు,

ఫోర్లను అలవోకగా బాదేయడం ప్రతిఒక్కరూ చూశారు. జట్టుకు అతడెంతో బలం. మెగా లీగ్‌లో పోటీ చాలా ఎక్కువగా ఉంటుంది. కొన్నిసార్లు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వొచ్చు. అన్నివేళలా అది సాధ్యం కాకపోవచ్చు. తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్‌కు రావడం వల్ల జట్టుపై అతడి ప్రభావం తక్కువగా ఉందని భావించనక్కర్లేదు. ప్రతీ దానికి సమయం అనేది కీలకం.



## రోల్ మోడల్ లాంటి ఐపీఎల్‌లో... ఇదేం అంపైరింగ్!

ఐపీఎల్.. ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 క్రికెట్ లీగ్. మిగిలిన లీగ్‌లకు ఇదో రోల్ మోడల్. ఈ టోర్నీని చూసే మిగిలిన లీగ్‌లు నియమ నిబంధనలు ఏర్పాటుచేసుకుంటూ ఉంటాయి.అలా 17 ఏళ్లుగా టీ20 క్రికెట్లో లీగ్‌లకు ఓ స్థాయిని తీసుకొచ్చిన ఐపీఎల్ ఇప్పుడు నాసిరకంగా మారిందా! 2024 సీజన్లో అంపైరింగ్ చూస్తే ఇది నిజమే అనిపిస్తోంది. దాదాపు చాలా మ్యాచ్‌ల్లో అంపైర్లు అధ్వాన నిర్ణయాలతో ఆటగాళ్లకే కాదు అభిమానులకు కూడా షాక్ ఇస్తున్నారు. అసలు ఇది అంపైరింగేనా అనే అనుమానాన్ని కలిగిస్తున్నారు. తప్పుడు నిర్ణయాల వల్ల మ్యాచ్ ఫలితాలు మారిపోయిన సందర్భాలు ఉన్నాయి.

మైదానంలో ఉన్న అంపైర్ అప్పటికప్పుడు ఏదైనా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే సరే అనుకోవచ్చు కానీ.. రివ్యూలు చూసి తీర్పు వెల్లడించే థర్డ్ అంపైర్ కూడా తప్పులు చేయడం ఆందోళన కలిగిస్తోంది.

# అగార్కర్ నిర్ణయం మేరకే ఇషాన్

## - శ్రేయస్‌లపై వేటు బీసీసీఐ కార్యదర్శి

ఐపీఎల్ ప్రారంభానికి ముందు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లను క్రికెటర్లకు ఇచ్చింది. స్టార్ ప్లేయర్లు ఇషాన్ కిషన్ శ్రేయస్ అయ్యర్‌కు మాత్రం దక్కలేదు.దేశవాళీ క్రికెట్‌లో ఆడకపోవడం వల్లే వారికి కాంట్రాక్ట్‌లు దక్కలేదని క్రీడా పండితులు విశ్లేషించారు. ఆ తర్వాత బీసీసీఐ నుంచి కూడా ఇలాంటి వ్యాఖ్యలే వచ్చాయి. అయితే, ఈ నిర్ణయం వెనక బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ వల్లే ఇలాంటి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తాజాగా ప్రధాన కార్యదర్శి జై షా వెల్లడించారు."మీరు ఒకసారి బీసీసీఐ రాజ్యాంగాన్ని చూసుకోండి. నేను కేవలం కన్వీనర్‌ను మాత్రమే. జట్టు ఎంపికలో నా పాత్ర చాలా తక్కువ. ఇషాన్, శ్రేయస్ సెంట్రల్ కాంట్రాక్ట్ పొడిగింపు విషయంలోనూ అజిత్ అగార్కర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆడేందుకు ఆసక్తి చూపకపోవడం వల్లే వారిద్దరినీ పక్కనపెట్టాలని అజిత్ భావించాడు. నా పాత్ర కేవలం అమలుచేయడం వరకే ఉంటుంది. వారికి బదులు కొత్త ఆటగాళ్లను తీసుకున్నాం. దేశవాళీ వీరిద్దరితో తర్వాత నేను ప్రత్యేకంగా మాట్లాడా. మీడియాలోనూ కథనాలు వచ్చాయి. హార్దిక్ పాండ్య కూడా తాను పరిమిత ఓవర్ల క్రికెట్



ఆడేందుకు సిద్ధమని చెప్పాడు. ప్రతీ ఆటగాడు డొమిస్టిక్‌లో ఆడాల్సిందే. అలాకాకుండా ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో అనుమతి తీసుకుంటే ఫర్వాలేదు" అని తెలిపారు.ఐపీఎల్‌లో రాణించడంపై.."భారత్ నుంచి యువ క్రికెటర్లు ఐపీఎల్‌లో అద్భుతంగా ఆడుతున్నారు. జాతీయజట్టులో చోటు లేకపోయినా ఇషాన్ కిషన్ చాలా ప్రశాంతంగా పరుగులు రాబట్టేస్తున్నాడు. శ్రేయస్ కూడా కీలక ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. కోల్‌కతాకు సారథ్యం వహిస్తున్నాడు. టీమ్‌ఇండియా తరఫున వరుసగా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తేనే చోటు నిలవడం సాధ్యమవుతుంది. గుజరాత్ - ముంబయి మ్యాచ్ అనంతరం ఇషాన్‌తో నేను మాట్లాడా. అయితే, అతడికేమీ సూచనలు చేయలేదు. మా మధ్య సంభాషణ స్నేహపూర్వకంగా సాగింది.

టెస్టు క్రికెట్‌ను మరింత విస్తరించేలా చేయడానికి మావంతు కృషి చేస్తూనే ఉన్నాం. దానికోసం ఇప్పటికే ఇన్సెంటివ్‌లను భారీగా పెంచాం. దేశవాళీలోనూ యువ క్రికెటర్లకు మ్యాచ్ ఫీజులను పెద్ద మొత్తంలో చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నాం" అని జైషా వెల్లడించారు.

## సికిందర్ ఆఫర్ అందుకున్న రష్మిక

తెలుగులో కన్నా మళయాలమే బెటర్

సంయుక్త మీనన్ తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్ ÷న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.



## బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక



తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు.




## రవితేజ వారసుడు మాధవ్ హీరోగా.. మిస్టర్ ఇడియట్

మాస్ మహరాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్' ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. తాజాగా శుక్రవారం 'మిస్టర్ ఇడియట్' చిత్రం టీజర్ ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ టీజర్ ను చూస్తే.. ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీలో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. ఆమె డిజైన్ గీస్తే ది బెస్ట్ గా నిలవాల్సిందే. కాలేజ్ లో సత్య మెరిట్ ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్ లో కాలేజ్ లో అడుగు పెడతాడు హీరో (మాధవ్). సత్యను న గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్ ను హీరో గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. ÷ాధవ్ రవితేజ లా ఎనర్జిటిక్ గా కనిపించాడు. స్టైలిష్ లుక్స్ తో పాటు పర్ ఫార్మెన్స్ లోనూ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'మిస్టర్ ఇడియట్' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

## అదిరిపోయిన వరుణ్ సందేశ్ 'నింద' ఫస్ట్ లుక్ పోస్టర్.. ఆ వ్యక్తి ఎవరు..?

నింద మూవీతో ఆడియన్స్‌ను పలకరించేందుకు రెడీ అవుతున్నారు హీరో వరుణ్ సందేశ్. నిజ జీవితంలో సంఘటలన ఆధారంగా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు.రాజేష్ జగన్నాథం దర్శకత్వం వహిస్తూ ఆయనే స్వయంగా నిర్మిస్తున్నారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకు కాంద్రకోట మిస్టరీ అనే క్యాప్షన్ ఇచ్చారు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ లోగో, పోస్టర్ అందరినీ ఆకట్టుకోగా.. తాజాగా మరో అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. వరుణ్ సందేశ్ క్యారెక్టర్‌కు




సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ పోస్టర్‌లో వరుణ్ సందేశ్ అమాయకంగా కనిపిస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్‌లో ఓ ముసుగు వ్యక్తి రూపం కనిపిస్తోంది. పోస్టర్‌ను తిప్పి చూస్తే.. న్యాయ దేవత విగ్రహం, వెనుక ముసుగు ధరించిన వ్యక్తిని చూపించారు. ఆ ముసుగు ధరించిన వ్యక్తి ఎవరు..? న్యాయ దేవతను ఎందుకు చూపిస్తున్నారు..? వరుణ్ సందేశ్ పాత్ర ఏంటి..? అనే ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసేలా పోస్టర్‌ను డిజైన్ చేశారు. ఇప్పటికే షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసుకున్న ఈ మూవీ.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే ఆడియన్స్ ముందుకు రానుండగా.. మే 15వ తేదీన నింద టీజర్‌ను రిలీజ్ చేయనున్నారు.ఈ సినిమాలో ఆనీ, తనికెళ్ల భరణి, భద్రం, సూర్య కుమార్, చత్రపతి శేఖర్, మైమ్ మధు, సిద్దార్థ్ గొల్లపూడి తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## పగ..ప్రతీకారం..కృష్ణమ్మ మూవీ




జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. దీనికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం.. పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల చూపు ఈ సినిమాపై పడింది. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ. 2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. అలా వాళ్లు పాడేరు నుంచి వైజాగ్‌కు గంజాయి తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది.

## సుహాస్ కొత్త సినిమా.. గొర్రె పురాణం

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథా, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం.

బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు.

అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నీన్ సాధిస్తుందో చూడాలి.

